క్లుప్తంగా

28న బాలు వర్ధంతి సభ

శ్రీకాకుళం కల్చరల్: ఘంటసాల, బాలు, జి.ఆనంద్(జీబీఏ) స్వరమాధురి వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 28న సినీ నేపథ్య గాయకులు పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం (బాలు) వర్ధంతి కార్యక్రమం జిల్లా కేంద్రంలోని బాపూజీ కళామందిర్‌లో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ నిక్కు అప్పన్న ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ రంగస్థల నటుడు లోకనాథం రామలింగస్వామికి సత్కారం, బండారు చిట్టిబాబు సంగీత సారథ్యంలో సినీ స్వరమాధురి ఉంటుందని పేర్కొన్నారు. అభిమానులు విజయవంతం చేయాలని కోరారు.

యోగాపై అవగాహన నేడు

శ్రీకాకుళం కల్చరల్: నారాయణ తిరుమల యోగా కేంద్రంలో ఈ నెల 22న సాయంత్రం 5గంటలకు యోగాసనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. యోగాసనాలు–విశిష్టత అనే అంశంపై ప్రసంగం అనంతరం ఆరోహి సంగీత కళాశాల వ్యవస్థాపకులు పెంకి నాగేశ్వరరావు సారథ్యంలో భక్తిగాన స్వరార్చన ఉంటుందని పేర్కొన్నారు. అభిమానులు హాజరు కావాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శనివారం రణస్థలం మండలంలో పలువురిని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కొవ్వాడ పంచాయతీకి చెందిన అల్లుపల్లి రాముడు, కందిరీగల దాడిలో మృతిచెందిన రావాడ పంచాయతీ లంకపేటకు చెందిన కృష్ణప్పడు, రమణమ్మ కుటుంబాలను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట జెడ్పీటీసీ టొంపల సీతారాం, నాయకులు చిల్ల వెంకటరెడ్డి, గొర్లె శ్రీనివాసరావు, గొర్లె అప్పలనాయుడు ఉన్నారు.

విలువలతో కూడిన విద్య అవసరం



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొండుశంకర్

శ్రీకాకుళం రూరల్: విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండల పరిధిలోని గురజాడ విద్యాసంస్థల్లో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయుడు గౌరీశంకర్ రచించిన రచన సావనీర్‌ను ఆవిష్కరించారు. విజయవాడ వరద బాధితులకు సహాయనిధిగా గురజాడ విద్యాసంస్థల నుంచి రూ.లక్ష విరాళాన్ని విద్యాసంస్థల అధినేత జి.వి.స్వామినాయుడు అందజేశారు.

డి.మత్స్యలేశంలో నేత్ర వైద్య శిబిరం



శస్త్ర చికిత్సకు ఎంపికైన వారితో నిర్వాహకులు

ఎచ్చెర్ల క్యాంపస్: బెజ్జిపురం యూత్ క్లబ్, సమృద్ధి సాగర మిత్ర ప్రొడ్యూసర్స్ కంపెనీ, విజయనగరం పుష్పగిరి కంటి ఆస్పత్రి సంయుక్తంగా శనివారం డి.మత్స్యలేశంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 52 మంది హాజరు కాగా 18 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో నిర్వాహక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

దంత వైద్య శిబిరానికి స్పందన



శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ లావణ్య

జి.సిగడాం: స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న ఉచిత దంత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజాం వికాస తరంగణి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు టి.టి.వి.రమణమూర్తి, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మజ్జి మదన్‌మోహన్ అన్నారు. శనివారం పెంట ప్రాథమికోన్నత పాఠశాలలో డెంటిస్ట్ డాక్టర్ బంకి లావణ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు, గ్రామస్తులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పున్నాన అక్కలనాయుడు, మక్క శ్రీనివాసరావు, మక్క నారాయణరావు, ఏఎన్ఎం గుణుపూరి భవానీ,ఎంఎల్‌హెచ్‌పీ ఆశాపు సుభాషిణి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

తవ్వకాల కలకలం

- గాబ్రియన్ వాల్ సమీపంలో డ్రెడ్జింగ్ విధానంలో ఇసుక సేకరణ
- ఆందోళన చెందుతున్న స్థానికులు



గాబ్రియన్ వాల్ సమీపంలోనే డ్రెడ్జింగ్ విధానంలో ఇసుక తవ్వుతున్న దృశ్యం

గార : కొంతమంది అనాలోచిత నిర్ణయాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా కాసులకు కక్కుర్తిపడి చేపడుతున్న ఇసుక తవ్వకాలు తీరని ముప్పుగా పరిణమిస్తున్నాయి. గారలో సీఎస్పీ రోడ్డుపక్కన నిర్మించిన గాబ్రియన్ వాల్ సమీపంలోనే ప్రభుత్వ అమ్మకాల కోసమంటూ ఇసుక తవ్వకాలు చేపట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సుమారు రూ.4 కోట్ల నిర్మాణంతో రెండు పార్టులుగా ఈ రక్షణ గోడను రోడ్లు భవనాల శాఖ నిర్మించింది. వంశధార వరదల సమయంలో సీఎస్పీ రోడ్డు కోతకు గురికాకుండా ఉండటంతో వరద నీరు అరంగిపేట, వమరవల్లి వంటి ప్రాంతాలకు వెళ్లకుండా ఈ గోడ నిర్మించారు. అయితే, శుక్రవారం నుంచి ఓ కాంట్రాక్టర్ డ్రెడ్జింగ్ విధానం ద్వారా ఇసుక తవ్వకం ప్రారంభించాడు. రక్షణ గోడ సమీపంలో పది అడుగుల మేర డ్రెడ్జింగ్ చేస్తుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నా అధికారులు తవ్వకాలకు ఎలా అనుమతి మంజూరు చేశారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. వాస్తవంగా పోలాకి మండలం వైపు ఇసుక మేటలున్నా, దాన్ని తీయకుండా రక్షణ గోడ సమీపంలోనే తవ్వకాలు చేపట్టడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సమీపంలోనే గార తాగునీటి రక్షిత పథకం, 20 వరకు వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఐదు వందల మీటర్ల వరకు ఎటువంటి తవ్వకాలు చేపట్టకూడదు. అయినా ఇసుక తవ్వకాలు చేపట్టడంపై స్థానికులు మండిపడుతున్నారు.



సీఎస్పీ రోడ్డు పక్కన నిర్మించిన గాబ్రియన్ వాల్

పోషకాహారంతోనే ఆరోగ్యం



లబ్ధిదారులకు పోషకాహారం అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: పోషకాలు కలిగి ఉన్న ఆహారం తీసుకుంటే వ్యాధులు దరి చేరవని శ్రీకాకుళం ఐసీడీఎస్ శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్ట్ అధికారి శోభారాణి అన్నారు. శనివారం మహలక్ష్మీనగర్ కాలనీ,-2, కుమ్మరివీధి అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. వాటిపై అవగాహన కల్పిస్తూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.కళ్యాణి, కార్యకర్తలు శ్యామల, రమణమ్మ, ఆశవర్కర్ ఆదిలక్ష్మి, వార్డు ఇన్‌చార్జిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో ఆర్‌జీయూకేటీ విద్యార్థుల ప్రతిభ



విజేతలను అభినందిస్తున్న డైరెక్టర్, అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: భీమిలిలో ఈ నెల 14, 15వ తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో అండర్-18 విభాగంలో శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం విద్యార్థులు మెరుగైన ప్రదర్శన కనబరిచారు. కె.హేమరితిక 4వ స్థానం, కె.మేఘన 5వ స్థానం సాధించడంతో శనివారం క్యాంపస్ డైరెక్టర్ కొక్కిరాల వెంకట గోపాల ధనబాలాజీ, ఏవో ముని రామకృష్ణ, అకడమిక్ డీన్ కె.మోహన్‌కృష్ణ, యోగా విభాగాధిపతి ఈశ్వరరావు అభినందించారు. జాతీయ స్థాయిలో సత్తాచాటాలని ఆకాంక్షించారు.

పీఎస్‌ఎన్‌ఎంహెచ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

శ్రీకాకుళం న్యూకాలనీ:



ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం భాస్కరరావు, ఉపాధ్యాయులు

శ్రీకాకుళం అర్బన్ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, గ్రిగ్స్ క్రీడా పోటీల్లో నగరంలోని పీఎస్‌ఎన్‌ఎంహెచ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్టు హెచ్‌ఎం బలివాడ భాస్కరరావు తెలిపారు. తమ పాఠశాల కేంద్రంగా జరిగిన ఈ పోటీల్లో ఏ.హేమశ్రీ (బాడ్మింటన్), ఎల్.రమాదేవి (ఖోఖో), వి.బార్గవకృష్ణ (ఖోఖో), టి.లోకేష్ (వాలీబాల్) విజేతలుగా నిలిచి నియోజకవర్గ స్థాయికి ఎంపికయ్యారని చెప్పారు. ఇటీవలి రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఏ.దినేష్, ఎ.యోగి ఎంపికయ్యారని తెలిపారు. వీరితోపాటు పీడీ పైడి భాగ్యలక్ష్మిని శనివారం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదాశివుని శంకరరావు, ఏ.చిన్నవాడు, కె.వి.రమణ, పి.రమణకుమారి, టి.శ్రీపూర్ణిమ, కె.చంద్రకళ, బి.వెంకటలక్ష్మి, ఇ.గౌరీ, సీహెచ్ విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

'మధుర విహారిలో' టీజర్ ఆవిష్కరణ



టీజర్, పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: పి.కె.ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ నంబర్-4లో రూపొందుతున్న 'మధుర విహారిలో' సినిమా టీజర్, పోస్టర్‌ను నగరంలోని ఓ ప్రైవేటు హోటల్లో విడుదల చేశారు. 'ఎంత పనిచేసావ్ చంటి' సినిమా హీరోయిన్ నిహారిక కేశవ్, ఇన్‌స్టాగామ్ ఇన్‌ఫ్లూయెన్సర్ రాయల్ మేక్ రమణ వీటిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నిర్మాత, హీరో ప్రసాద్ సతివాడ, డైరెక్టర్ విశ్వచైతన్య నల్లి, రొక్కం భాస్కర్, రమేష్‌నారాయణ, బాబూరావు, తేజ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏపీటీఎఫ్ వేడుక

ఎచ్చెర్ల క్యాంపస్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 80 వసంతాల వేడుక శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించనున్నట్లు ఏపీటీఎఫ్ ప్రతినిధులు బల్లెడ రవి, గొర్లె ఆకాష్, సాదే అప్పారావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఎచ్చెర్లలో 80 వసంతాల డైరీ ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల కోసం యూనియన్ అలుపెరగని పోరాటం చేస్తోందన్నారు.

ముగిసిన క్రీడాపోటీలు



నిర్వాహకులతో కబడ్డీ విజేత జట్టు

ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజుల జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. 13 ఉన్నత పాఠశాలల నుంచి శుక్రవారం 430 మంది, శనివారం 320 మంది క్రీడాకారులు హాజరయ్యారు. కబడ్డీలో కుప్పిలి మోడల్ స్కూల్, ఖోఖోలో కుప్పిలి జెడ్పీ, ఖోఖో బాలికల్లో కుప్పిలి, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్‌లో కేశవరావుపేట జెడ్పీ పాఠశాలలు విజేతలుగా నిలిచాయి.

రణస్థలం: రావాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండలస్థాయి క్రీడలు శనివారం ముగిశాయి. కొవ్వాడ విద్యార్థులు వాలీబాల్, ఖోఖో విభాగాల్లో విజేతలుగా నిలిచారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

గిన్నిస్ లక్ష్యంగా జుంబాడ్యాన్స్

శ్రీకాకుళం కల్చరల్: గిన్నిస్ రికార్డు లక్ష్యంగా జుంబా డ్యాన్స్ కోచ్ బి.దేవిప్రసాద్ ఆధ్వర్యంలో నగరంలోని శ్రీ ఫంక్షన్ హాల్‌లో న్యూట్రిషన్ హెర్బల్ లైఫ్ పర్యవేక్షణలో అరగంట పాటు వ్యాయామ ప్రదర్శన, డ్యాన్స్ నిర్వహించారు. అందరి సహకారంతో కార్యక్రమం విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు.

మత్తుతో జీవితం చిత్తు

శ్రీకాకుళం అర్బన్: మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వినియోగిస్తే జీవితం నాశనమవుతుందని ఎం.సి.హెచ్ చేపల వీధి బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం డి.లక్ష్మి, ఔట్ రీచ్ వర్కర్ గీత అన్నారు. కృష్ణా పార్క్ సెక్టార్ ఆధ్వర్యంలో కిశోరిబాలికలకు ఉన్నత పాఠశాలలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారిణి శోభారాణి, పర్యవేక్షకురాలు పి.సీతామహాలక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆధునిక సమాజ సంస్కర్త గురజాడ

దేశం గర్వించే సంఘ సంస్కర్త, మహాకవి గురజాడ అప్పారావు జయంతి వేడుకలు శనివారం విద్యా సంస్థలు, కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. గురజాడ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళర్పించారు. గురజాడ జీవిత విశేషాలను వక్తలు వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలో గురజాడ జయంతి వేడుకల్లో ప్రిన్సిపాల్ సురేఖ, హరిత, పీవీ రమణ



గురజాడకు నివాళర్పిస్తున్న హయాతీనగరం ఎంజేపీఏపీబీసీడబ్ల్యూ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి, విద్యార్థినులు



శ్రీకాకుళం కల్చరల్: సన్ డిగ్రీ కళాశాలలో ప్రసంగిస్తున్న సాహితీ స్రవంతి కన్వీనర్ కేతవరపు శ్రీనివాస్. చిత్రంలో అట్టాడ అప్పలనాయుడు



శ్రీకాకుళం కల్చరల్: గురజాడ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న తెరవే సభ్యులు



శ్రీకాకుళం అర్బన్: పత్రి సుమతి రచించిన 'గురు'జాడ పంచాక్షరి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మందిర కమిటీ ప్రతినిధులు



జి.సిగడాం: కేజీబీవీలో గురజాడ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న ప్రత్యేకాధికారి ఉషారత్నకుమారి



శ్రీకాకుళం పీఎన్‌కాలనీ: న్యూసెంట్రల్ స్కూల్‌లో గురజాడకు నివాళర్పిస్తున్న జి.మల్లేశ్వరరావు, శ్రీకాంత్, శ్రీదేవి



జి.సిగడాం కేజీబీవీలో బియ్యం, కందిపప్పుతో నివాళి

హైకోర్టు జడ్జిని కలిసిన న్యాయవాదులు



జస్టిస్ సుబ్బారెడ్డితో న్యాయవాదులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా పరిపాలనా న్యాయాధికారి, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.సుబ్బారెడ్డిని బార్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం శ్రీకాకుళంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదులకు వృత్తి నైపుణ్యం కోసం కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిల్లారి ఈశ్వరరావు, కార్యదర్శి వై.ప్రసన్నకుమార్, ఉపాధ్యక్షుడు ఎం.అన్నంనాయుడు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శిష్టు రమేష్, ఎన్ని సూర్యారావు, ఆంధ్రప్రదేశ్ బీసీ న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆగూరు ఉమామహేశ్వర రావు, చౌదరి లక్ష్మణరావు, సీనియర్ న్యాయవాదులు తర్లాడ రాధాకృష్ణ, పి.వి.రమణ దయాల్, వై.మురళీమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం క్రైమ్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు నుంచి శనివారం జిల్లాకు విచ్చేసిన శ్రీకాకుళం జిల్లా పోర్ట్ పోలియో జడ్జి ఎస్.సుబ్బారెడ్డిని ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అరసవల్లి రోడ్డులో ఉన్న ఓ ప్రయివేటు హోటల్‌లో కలిసి పూలమొక్కను అందజేశారు.

శ్రీకూర్మనాథుని సేవలో హైకోర్టు జడ్జి

గార: విష్ణుక్షేత్రం శ్రీకూర్మంలోని కూర్మనాథున్ని రాష్ట్ర హైకోర్టు జడ్జి ఎస్.సుబ్బారెడ్డి శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆకుపసర చిత్రాలు, శిల్పసంపదను సందర్శించారు. క్షేత్ర మహాత్మ్యాన్ని ఆలయ ప్రధానార్చకులు చామర్తి సీతారామనృసింహాచార్యులు తెలియజేయగా, స్వామి చిత్రపటాన్ని ఈవో గురునాథం అందజేశారు. ఆయన వెంట జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా, తహశీల్దార్ ఎస్.రమణారావు ఉన్నారు.



శ్రీకూర్మం ఆలయంలో జస్టిస్ ఎస్.సుబ్బారెడ్డి

తీరంలో స్వచ్ఛసాగర్



బందరువానిపేట తీరాన్ని శుభ్రం చేస్తున్న అధికారులు

గార: ప్లాస్టిక్ వ్యర్థాలతో సముద్రంలోని జీవరాశులకు తీవ్ర నష్టం కలుగుతుందని, తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇన్‌కాయిస్ సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ బి.త్రినాథరావు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా స్వచ్ఛ సాగర్ సురక్షసాగర్ పేరిట మెరైన్ పోలీసులు, మత్స్యకార సిబ్బంది, మత్స్యకార సంక్షేమ సమితి, సచివాలయ సిబ్బంది బీచ్‌లో చెత్తాచెదారం తొలగించారు. కార్యక్రమంలో మెరైన్ సీఐ బి.ప్రసాదరావు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి బగాది సురేష్‌కుమార్, కోనాడ నర్సింగరావు, గనగళ్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

– **ఎచ్చెర్ల క్యాంపస్:** బుడగట్లపాలెం బీచ్‌లో శనివారం స్వచ్ఛతా హై కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ సముద్రం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు హాజరై తీరంలో చెత్త, చెదారాలు తొలగించారు. తీరంలో ప్లాస్టిక్ వస్తువులు పారబోయవద్దని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



బుడగట్లపాలెం తీరంలో చెత్త తొలగిస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు



చెత్త సేకరించిన ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

ఎచ్చెర్ల క్యాంపస్: స్వచ్ఛతా హై కార్యక్రమంలో విద్యార్థులు, బోధకులు, ఉద్యోగులు భాగస్వామ్యం కావాలని శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ఎస్ఎంపురం క్యాంపస్ డైరెక్టర్ కొక్కిరాల వెంకట గోపాల ధన బాలాజీ అన్నారు. క్యాంప స్ ఆవరణలో శనివారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.

ప్లాస్టిక్ రహిత శ్రీకాకుళమే లక్ష్యం



జ్యూట్ సంచులను పంపిణీ చేస్తున్న అధికారులు, క్లబ్ సభ్యులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్లాస్టిక్ రహిత శ్రీకాకుళాన్ని తయారుచేయడమే మనందరి లక్ష్యమని శ్రీకాకుళం కార్పొరేషన్ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాద్ అన్నారు. దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే అపరాధ రుసుం వసూలు చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శనివారం శ్రీకాకుళం లయన్స్‌క్లబ్ హర్షవల్లి ఆధ్వర్యంలో ఉచితంగా జ్యూట్ సంచులను మార్కెట్‌లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ హారికా ప్రసాద్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌కుమార్, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్, లయన్ కరణం శోభారాణి జోనల్ చైర్మన్ మణిశర్మ, కార్యదర్శి లయన్ తర్లాడ అప్పలనాయుడు, ఉపాధ్యక్షుడు లక్ష్మి కాంత్, డాక్టర్ హారికా, లక్ష్మీపతి, శ్రీనివాస్, పార్వతీశ్వరరావు, సుమన్, మెప్మా సిబ్బంది, నగర కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...


నేత్రపర్వంగా మహా కుంభాభిషేకం



ఆలయ శిఖరానికి అభిషేకం చేస్తున్న రుత్వికులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని మొండేటివీధిలో లక్ష్మీ గణపతి ఆలయం ప్రతిష్ఠించి పుష్కర కాలం పూర్తయిన సందర్భంగా శనివారం సహస్ర కలశాలతో మహా కుంభాభిషేక ఉత్సవం నేత్రపర్వంగా సాగింది. కార్యక్రమంలో షిరిడీసాయి సేవా సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

శాంతితోనే మానవత్వం



ర్యాలీ నిర్వహిస్తున్న మానవతా సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు

శ్రీకాకుళం అర్బన్/న్యూకాలనీ: శాంతితోనే మానవత్వం పరిఢవిల్లుతుందని శ్రీకాకుళం మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు అన్నారు. ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా నగరంలోని 80 అడుగుల కూడలి నుంచి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, మానవత అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్, చైర్మన్ ప్రొఫెసర్ విష్ణుమూర్తి, వైస్ చైర్మన్ నటుకుల మోహన్, కన్వీనర్ పార్వతీశం, కోశాధికారి ప్రవీణ్, సభ్యులు టెక్కం రామ్ గోపాల్, పైడి సింధూర, అధికార్ల రామకృష్ణ, బి.సురేష్, ఉర్లం శివతేజ, పాడుగు చరణ్, బీకేఎస్, కాకినాడ ఆదిత్య, చైతన్య సహకార జూనియర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ



మొక్కలు నాటుతున్న డీఎం శర్మ, సిబ్బంది

శ్రీకాకుళం అర్బన్: మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ చేకూరుతుందని ఆర్టీసీ శ్రీకాకుళం ఒకటి, రెండు డిపోల మేనేజర్లు మల్లికార్జునరాజు, కేఆర్ఎస్ శర్మ పేర్కొన్నారు. స్వచ్ఛతా సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ కార్యాలయ పరిసరాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు వి.రమేష్, ఎ.గంగరాజు, ఎంఎఫ్ బి.చాణక్య, ఎస్ఎం ఎంపీ రావు, టీఐ-3 ఎల్ఎస్ నాయుడు, ఓపీఆర్ఎస్ సూపర్‌వైజర్ ఎండీఏ బాషా, ప్రసాద్, హెచ్‌సీ సూరప్పడు, కె.సుమన్ పాల్గొన్నారు.

విరిసిన బ్రహ్మ కమలం

శ్రీకాకుళం కల్చరల్ : నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఉన్న ఏఎస్ఐ నాగేశ్వరరావు, విజయలక్ష్మీ దంపతుల నివాసంలో బ్రహ్మకమలం విరబూసింది. అరుదుగా కనిపించే ఈ పుష్పం వద్ద దీపం పెట్టి పూజలు చేశారు.

